**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శుక్రవారం 25 ఏప్రిల్ 2025 పేజీలు : 7 వేల : 2.00


## ఉగ్ర మూకల ఏరివేతకు భారత్ కసిగా ఉంది


# సైనిక చర్యకు ఉపక్రమించే అవకాశాలు




పహల్గామ్ ఉగ్ర దాడి తమ పనేనని లష్కరే తోయిబా ప్రకటించిన వేళ భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఉగ్ర దాడికి ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ కసిగా ఉంది. ఉగ్ర మూకల ఏరివేతకు దాయాది దేశం సహకరించకపోతే, పాకిస్తాన్‌పై సైనిక చర్యకు ఉపక్రమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. దాయాది దేశాల మధ్య యుద్ధం వస్తే.. భారత్‌ను తట్టుకుని పాక్ నిలబడడం చాలా కష్టమని రక్షణ రంగ నిపుణులు చెప్తున్నారు.గ్లోబల్ ఫైర్ పవర్ నివేదిక ఇదే.. ప్రపంచవ్యాప్తంగా సైనిక బలాన్ని ర్యాంక్ చేసే ప్రసిద్ధ సంస్థ అయిన గ్లోబల్ ఫైర్‌పవర్ నివేదికల ప్రకారం.. భారత్ వద్ద 14 లక్షల మంది యాక్టివ్ సైనికులున్నారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద సైన్యం భారత్ సొంతం. ఒక వేళ యుద్ధం వచ్చి ఇరుదేశాలు తలపడితే, పాకిస్తాన్ సైన్యం.. భారతదేశానికి వ్యతిరేకంగా ఎన్నో రోజులు నిలబడలేదన్నది సుస్పష్టం. పాకిస్తాన్ సైన్యం భారత్ సైనిక పరిమాణంలో సగం కంటే తక్కువ. భారత రక్షణ రంగంలో పెద్ద పారా మిలిటరీ ఉంది. అత్యాధునిక ఆయుధాలు.. భారత్‌కు 4,500 యుద్ధ ట్యాంకులు, 538 యుద్ధ విమానాలు, ఆధునిక ఆయుధాలు.. భారీ క్షిపణి వ్యవస్థ ఉంది. భారత సైన్యం కేవలం సంఖ్యల పరంగానే కాకుండా బలమైన సాంకేతికత, తయారీ, వ్యూహాత్మక స్థానాల్లోనూ బాగా మెరుగ్గా ఉంది. ఇంకా రెండు దేశాలకు శక్తివంతమైన సైన్యాలు ఉన్నప్పటికీ, భారతదేశ సైన్యం మూడు దళాలైన ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ చాలా పెద్దవి. అధునాతనమైనవి.వీటిని పాక్ తట్టుకోగలదా..యుద్ధం అంటూ వస్తే.. పూర్తి సన్నద్ధతో ఉన్న భారత సైనిక సామర్థ్యం ముందు పాకిస్తాన్ ఎంతో కాలం నిలబడలేదన్నది ఫైర్‌పవర్ సంస్థ అంచనా. భారత్ వద్ద 25 లక్షలకు పైగా పారామిలిటరీ దళాలు, అధునాతన యుద్ధ సామగ్రి, అర్జున్ మెయిన్ బాటిల్ ట్యాంకులు, %ు%-90 'భీమ్' ట్యాంకులు, పినాకా మల్టీ-బారెల్ రాకెట్ లాంచర్లు, బ్రహ్మోస్ క్రూయిజ్ క్షిపణులు, హెూవిట్జర్లు,ఆధునిక ఫిరంగి దళాలున్నాయి.

# కేంద్రం ఎం స్టెప్ తీసుకున్నా

# సపోర్ట్ చేస్తాం అన్న రాహుల్ గాంధీ



రాహుల్ మీడియాతో మాట్లాడుతూ ప్రతీకార చర్యలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఏ స్టెప్ తీసుకున్న మా నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని కీలక ప్రకటన చేశారు. ఉగ్రమూకల దాడులను పార్టీలకు అతీతంగా అందరూ ఖండించారని ఇది రాజకీయాలు చేసే సమయం కాదని అన్నారు. కశ్మీర్‌లో శాంతియుత పరిస్థితుల కోసం కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు.. ఉగ్రవాదంపై కేంద్రం చేస్తున్న పోరాటానికి తమ మద్దతు కూడా ఉంటుందని టీడీపీ ప్రకటించింది. దేశ భద్రత విషయంలో అందరం కలిసిగట్టుగా ఉండాలని.. రాజకీయాలకు తావివ్వొద్దని టీడీపీ ఎంపీ లావు కృష్ణదేవరాయలు అన్నారు. అమాయకులను బలితీసుకున్న ఉగ్రవాదులను అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష సమావేశం ప్రారంభానికి ముందు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నేతలందరూ నిలబడి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఉగ్రదాడికి దారితీసిన లోపాలు, అవి పునరావృతం కాకుండా తీసుకుంటున్న చర్యల గురించి ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్ర హెూంశాఖ అధికారులు వివరించారు. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీల నేతలు చెప్పారు.

# పహల్గాం ఉగ్రదాడిపై ప్రతీకారం తీర్చుకుంటాం

## ఉగ్రవాదులకు బహిరంగంగా హెచ్చరికలు చేసిన ప్రధాని మోదీ




జమ్మూకశ్మీర్ పహల్గాం ఉగ్రదాడిపై ప్రధాని మోదీ తొలిసారి స్పందించారు. ఉగ్రవాదులకు బహిరంగంగా హెచ్చరికలు జారీ చేశారు.ఉగ్రవాదులు సప్తసముద్రాల అవతల దాక్కున్నా సరే వెతికి మరి మట్టిలో కలిపేస్తాం. 140 కోట్ల మంది సంకల్పం ఉగ్రవాదుల్నే కాదు వారిని పెంచి పోషిస్తున్న ఉగ్రవాద నాయకుల వెన్ను విరిచేస్తుంది' అని హెచ్చరించారు.ప్రధాని మోదీ బీహార్‌లో పర్యటించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బీహార్ రాష్ట్రం మధుబని నగరంలో మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలను బలోపేతం చేసేందుకు వీలుగా పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. రూ.13,480 కోట్లకు పైగా వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. సభలో మాట్లాడానికి ముందు పహల్గాం బాధితులకు రెండు నిమిషాల కళ్లు మూసుకుని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ప్రసంగాన్ని ప్రారంభించారు. పహల్గాం ఉగ్ర దాడిలో అమాయకులు చనిపోయారు. దేశ ప్రజలకు హామీ ఇస్తున్నా.. పహల్గాం ఉగ్రదాడిపై ప్రతీకారం తీర్చుకుంటాం. టెర్రరిస్టులకు తగిన గుణపాఠం చెప్తాం. ఉగ్రవాదులను మట్టిలో కలిపే సమయం ఆసన్నమైంది. కార్గిల్ నుండి కన్యాకుమారి వరకు ప్రతి ఒక్కరిలోనూ దుఃఖం, ఆగ్రహం ఉన్నాయి. ఈ దాడి కేవలం అమాయక పర్యాటకులపై మాత్రమే కాదు. భారత దేశ ఆత్మపై దాడి జరిగింది. దాడి చేసిన ఉగ్రవాదులు, దానికి కుట్ర పన్నిన వారికి మనం విధించే శిక్ష వారి ఊహకి కూడా అందదు. జమ్మూకశ్మీర్‌లోనే కాదు దేశంలో ఉగ్రవాదాన్ని నాశనం చేసేందుకు సమయం ఆసన్నమైంది.140 కోట్ల మంది సంకల్పం ఉగ్రవాద నాయకుల వెన్ను విరిచేస్తుందన్నారు.సప్త సముద్రాల వెనుక దాక్కున్నా సరే..ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'నేను ప్రపంచం మొత్తానికి హామీ ఇస్తున్నా. భారత్ ప్రతి ఉగ్రవాదిని, వారికి వెనక ఎవరు ఉన్నా సరే వారిని గుర్తిస్తుంది. శిక్షిస్తుంది. ఉగ్రవాదులు సప్త సముద్రాల వెనుక దాక్కున్నా సరే వెంబడించి మరి మట్టిలో కలిపేస్తాం. ఉగ్రవాదం దేశ స్ఫూర్తిని ఎప్పటికీ విచ్ఛిన్నం చేయలేదు. ఉగ్రవాదానికి తప్పక శిక్ష పడుతుంది. న్యాయం జరిగేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సంకల్పంలో మొత్తం దేశం దృఢంగా ఉంది. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ మనతో ఉన్నారు. ఈ సమయంలో మనతో పాటు నిలిచిన ప్రపంచ దేశాల ప్రజలకు, వారి నాయకులకు నా కృతజ్ఞతలు'అని అన్నారు.

# కల్యాణ కట్టలో నాయీ బ్రాహ్మణుల ఆందోళన



యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ కల్యాణ కట్టలో నాయీ బ్రాహ్మణుల మధ్య పాత.. కొత్త సమస్య నెలకొంది. ప్రస్తుతం దేవస్థానం కల్యాణ కట్టలో 96మంది నాయీ బ్రాహ్మణులు కమీషన్ పద్ధతిలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో మరో 20మందిని కల్యాణ కట్టలో విధులు నిర్వహించే విధంగా దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులతో ఈఓ భాస్కర్‌రావు నియమించారు. ఆ 20మంది నాయీ బ్రాహ్మణులు బుధవారం విధుల్లో హాజరయ్యేందుకు కల్యాణ కట్టకు చేరుకున్నారు. దీంతో అప్పటికే కొనసాగుతున్న 96మంది వారిని అడ్డుకొని ఆందోళన చేపట్టారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఆలయ ఏఈఓతో వాగ్వాదానికి దిగారు. కోర్టు ఆర్డర్ ఉండటంతో నూతనంగా 20 మందిని కల్యాణ కట్టలో విధులు నిర్వహించేందుకు అనుమతించామని ఏఈఓ వివరించారు. అయినా ఆందోళన విరమించకపోవడంతో పోలీసులు అక్కడి చేరుకొని సముదాయించారు. అనంతరం కోర్టు ఆర్డర్, దేవాదాయశాఖ ఇచ్చిన ఉత్తర్వుల కాపీని చూపెట్టిన తర్వాత 20 మంది ఉద్యోగంలో చేరారు.ఉత్తర్వుల కాపీలో ఇలా..దేవాలయ అభివృద్ధిలో భాగంగా కొండ కింద రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు, ఇళు కోల్పోయిన 33 మంది నాయీ బ్రాహ్మణులకు కల్యాణ కట్టలో పని కల్పించేందుకు కమిషన్ పద్ధతిలో తీసుకోవాలని దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వుల్లో సూచించారు. ఈ మేరకు 20 మందిని అదనంగా నియమించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## భూభారతితో సాదాబైనామాలకు శాశ్వత పరిష్కారం




భూభారతితో సాదాబైనామాలకు శాశ్వత పరిష్కారం లభించనుందని కలెక్టర్?క్రాంతి అన్నారు. బుధవారం కంది మండలంలోని రైతు వేదికలో, చౌటకూర్ మండలంలోని జడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన రెవెన్యూ అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు.భూభారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, ప్రజలందరికీ ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందన్నారు. రైతులకు వారి భూములపై పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు అనేక కొత్త అంశాలను ఇందులో పొందుపరిచారన్నారు. అనంతరం భూభారతి చట్టంలోని వివరాల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం కంది మండలంలోని బాలికల ప్రాథమిక స్కూల్?ను సందర్శించి కొత్త గా నిర్మించిన అదనపు గదులను పరిశీలించారు. స్టూడెంట్స్? సంఖ్య పెంచాలని టీచర్లకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో డీఏవో శివప్రసాద్, ఆర్డీవోలు రవీందర్ రెడ్డి, పాండు, తహసీల్దార్ అనుదీప్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నత్తి దశరత్, రైతు సంఘం నాయకులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తహసిల్దార్ రజనీకుమారి



**రామాయంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 24**

రామాయంపేట మండలంలోని రామాయంపేట అక్కన్నపేట కోనాపూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ రజనీకుమారి పరిశీలించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ప్రభుత్వ ఆసుపత్రి నుండి తెప్పించి రైతులకు అందివాలని ఆమె కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సూచించారు, రైతులు దళారులను నమ్మి మోసపోవుదని ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆమె రైతులను కోరారు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కూడా వెంట వెంటనే లారీలలో రైస్ మిల్లులకు పంపించడం జరుగుతుందని తాసిల్దార్ తెలిపారు,

## భూ వివాద సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి చట్టం




**నిజాంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 24**

నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం భూ భారతి 2025 పై రైతులకు అవగాహన సదస్సును స్థానిక తహసిల్దార్ రమ్యశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,మెదక్ ఆర్డీవో రమాదేవి,హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం మీ అందరికీ అనుకూలంగా ఉండే భూ భారతి తీసుకొచ్చింది ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు. రెవెన్యూ శాఖ పక్షాన గతంలో ఉన్న ధరణి ద్వారా ఎలా నష్టం జరిగిందో ఇప్పుడు కొత్తగా భూ భారతి చట్టాని తీసుకొచ్చింది. భూ భారతి చట్టంలో రికార్డుల్లో సవరణ చేయడానికి ఆప్షన్ ఉంది కాబట్టి ధరణి లో తప్పు పడిన పేర్లు తొలగించే ప్రయత్నం చేసిన కాలేదు.. ఇప్పుడు తప్పుగా వచ్చిన రికార్డులు ఉన్న పేరు ఇద్దరిని పిలిచి నెల రోజుల్లో సమస్య పరిష్కారం చేయవచ్చు భూమి అంటేనే ఆత్మగౌరవం అలాంటి భూమి వివాదాల్లో ఉండడం తదితర అంశాల పరిష్కారానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. మ్యుటేషన్ రిజిస్ట్రేషన్, ఫోర్జరీ,కబ్జా లాంటివి తహశీల్దార్,ఆర్డీవో,కలెక్టర్ స్థాయిలో అయిపోతుందని తెలిపారు. భూ రికార్డుల్లో ఎవరి పేరు ఉంది. ప్రభుత్వ భూమి గా ఎలా మారింది,అసైన్డ్ భూమి గా ఎలా మారింది అనే దానిపై ఈ చట్టంలో అన్ని రికార్డులు పహాని తదితర కాపీలు తీసుకోవచ్చు అని ప్రజలకు అర్థమయ్యే విధంగా క్లుప్తంగా వివరించారు. ఈ భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని దీనిలో ఎలాంటి అవకతవకలు జరగవని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజిరెడ్డి,వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,ఆర్ఐలు ప్రీతి, ఇమాద్,ఏపీఎం ప్రవీణ్,మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి,డిపిఆర్ఓ రామచంద్ర రాజు,కాంగ్రెస్ నాయకులు పంచ మహేందర్, నసిరుద్దీన్, లింగం గౌడ్,వెంకటేష్ గౌడ్ రవీందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,లక్ష్మా గౌడ్,రామచందర్ నాయక్,శ్రీనివాస్ నాయక్,సామల మహేష్,ఆశ వర్కర్లు,ఏఎన్ఎంలు,వివిధ గ్రామాల కార్యదర్శి,లు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**నిజాంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 24**

నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్ గ్రామంలో శ్రీ కాశీ విశ్వనాథ అభయాంజనేయ స్వామి 18 వ వార్షికోత్సవంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేపట్టామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అభయాంజనేయ స్వామి ఆలయంలో పుణ్యా వచనం,గణపతి హెూమం, అభిషేకకార్యక్రమాలతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామని ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొమురయ్య, నారగౌడ్,నర్సింలు, పెద్ద నారాగౌడ్,యాదగిరి,బిక్షపతి కనకరాజు,దావీజ్,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో బోరు వేయించిన సిద్దం ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్, ఏప్రిల్ 24 (మన వార్తా)**: తాగు నీటి సమస్య తీర్చాలని బాధిత ప్రజలు కోరగానే వెంటనే స్పందించి అవసరమైన చోట బోరు వేయించి నీటి సమస్యను తీరుస్తున్నారు కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి. అందులో భాగంగానే జహీరాబాద్ పట్టణం డైవర్స్ కాలనీలో నీటి సమస్యను స్థానిక ప్రజలు ఉజ్వల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళాగా, స్పందించి బోర్ వేయిస్తానని హామీ ఇచ్చారు. గురువారం బోర్ డ్రిల్ చేసేందుకు ఉజ్వల్ రెడ్డి పూజా కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు నీటి సమస్యను తీర్చిన ఉజ్వల్ రెడ్డికి స్థానిక ప్రజలు హర్షవ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమయ్య, పట్లోళ్ళ శ్రీకాంత్ రెడ్డి, పి నాగిరెడ్డి,అశ్విన్ పాటిల్, ప్రతాప్ రెడ్డి, కె జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై నోరు జారితే జాగ్రత్త



**–టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య..**

**హసన్ పర్తి ఏప్రిల్ 24(మనవార్త ప్రతినిధి)**: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని, ఎమ్మెల్యేను విమర్శించే అర్హత రాజేష్ నాయక్ కు లేదని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య అన్నారు. గురువారం హసన్ పర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజభద్రయ్య మాట్లాడుతూ పేద, దళిత కుటుంబంలో పుట్టి, ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని తన ఉద్యోగ జీవితంలో ఎందరికో ఆదర్శవంతుడైన ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలు చేసిన రాజేష్ నాయక్ ను ఖబర్దార్ ..అంటూ రాజభద్రయ్య హెచ్చరించారు. ఉద్యమాల పేరుతో దోపిడీ దొంగలకు సద్ది మూటలు మోస్తున్న రాజేష్ నాయక్ నువ్వు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును విమర్శిస్తావా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై వ్యక్తిగత విమర్శలు చేస్తే నీ తాటా తీస్తాం జాగ్రత్త అన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అనుభవం అంత కాదు నీ వయసు డబ్బుల కోసం కక్కుర్తి పడి బానిసలా మాట్లాడకని,వ్యక్తిత్వం లేని నువ్వా కేఆర్ నాగరాజును విమర్శించేదని అన్నారు. పెద్దవాళ్ళని ఎలా గౌరవించాలో నేర్చుకోమని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం నుండి మీ టిఆర్ఎస్ అభ్యర్థిని చిత్తుగా ఓడించిన చరిత్ర ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుదని అన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్నాడని తెలిపారు. మరోసారి విమర్శలు చేస్తే వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరిమి కొడతారు,తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. తక్షణమే వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు రాజేష్ నాయక్ క్షమాపణ చెప్పాలని రాజభద్రయ్య డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల జగన్, బొడ్డు ప్రసాద్, బాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు,సిబ్బందికి శాఖపరమైన,వ్యక్తిగత సమస్యలు వుంటే ఉన్నతాధికారులకు తెలియజేయండి



**ఇల్లంతకుంట ఏప్రిల్ 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

శాంతి భద్రతల పరిరక్షణకు ఎప్పుడూ ముందుండే పోలీస్ సిబ్బంది,అధికారులకు మానసిక స్థితి ఎంతో కీలకం వారి మానసిక ఆరోగ్యం కాపాడటం అనేది తక్షణ అవశ్యకతగా గుర్తించి రాష్ట్ర డిజిపి శ్రీ జితేందర్ ఐపిఎస్ వారి ఆదేశాల మేరకు గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ వారి ప్రత్యేక చొరవతో ప్రఖ్యాత మానసిక నిపుణులు డాక్టర్ అశోక్ కుమార్,టీం వారిచే మానసిక ఆరోగ్య అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమనికి ముఖ్య అతిదిగా జిల్లా ఎస్పీ హాజరైనరు. ఈ అవగాహన సదస్సులో పోలీసు అధికారులు,సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ మానసిక ఒత్తిడులపై సమగ్ర అవగాహన ఇచ్చారు. ముఖ్యంగా నిరంతర ఒత్తిడిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎలాంటి మానసిక సమస్యలు ఎదురవుతాయో,వాటిని ఎలా గుర్తించాలి ఎలా పరిష్కరించుకోవలెనే మార్గాల,ఒత్తిడి నిర్వహణ,మానసిక స్థైర్యం,ఆత్మవిశ్వాసం పెంపు,కుటుంబ వ్యక్తిగత జీవితానికి సమతుల్యత,ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ వంటి పలు అంశాల పై అవగాహన,పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్,ఆర్మ్డ్ పోలీస్ సిబ్బంది పాత్ర కీలకమని అట్టి సిబ్బంది సంక్షేమానికి తెలంగాణ పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. సిబ్బంది అధికారుల మానసిక స్థితి,మానసిక ఆరోగ్యం కాపాడటం అనేది తక్షణ అవశ్యకతగా గుర్తించి రాష్ట్ర డిజిపి శ్రీ జితేందర్ ఐపిఎస్ వారి ఆదేశాలమేరకు జిల్లా పొలిస్ అధికారులకు,సిబ్బందికి మానసిక అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బందికి శాఖపరమైన,వ్యక్తిగత సమస్య వుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకరవలని ఆయా సమస్యల పరిష్కరనికి కృషి చేయడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత సమస్యలకు గురై ఒంటరిగా ఉన్నామనే భావన నుండి బయటకు రావాలని మీ భద్రత,ఆరోగ్యం మాకు ముఖ్యమైనవి అని సిబ్బందికి భరోసా కల్పించారు. ప్రతి ఒక్కరు మానసిక పరిపక్వత కలిగి ఉండాలని ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు ప్రతి నెల సిబ్బందితో సవేశాలు నిర్వహించి వారి సమస్యలు,ఇబ్బందులు అడిగి తెలుసుకోవలన్నారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రాణాలను,కుటుంబ సభ్యులను ప్రమాదంలో పెట్టవద్దని అధికారులు,సిబ్బంది విరామ సమయంలో కుటుంబలతో గడపాలని తెలిపారు. మహిళ సిబ్బందికి సంక్షేమం కోసం అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగుతుందని,మహిళ సిబ్బందికి అన్ని రకాల అండగా ఉంటామని ఎస్పి వారు తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ జిల్లా సిబ్బంది సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు(అధికారులకు,సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు ఉచిత ఆరోగ్య శిబిరాలు,యోగ తరగతులు,క్రీడలు చేపడుతు సిబ్బందిలో నూతనోత్సాహం నింపడం జరుగుతుందన్నారు. నిత్యం యోగ,వ్యాయామం లాంటివి అలవాటు చేసుకోవడం ద్వారా మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉంటూ ఎలాంటి కఠిన పరిస్థితులనైనా ఎదురుకోవచ్చుని అధికారులకి,సిబ్బంది సూచించారు. పిలువగానే వచ్చి జిల్లా అధికారులకు,సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కల్పించిన రాష్ట్ర ఆత్మహత్యలు నివారణ సంస్థ టీమ్ సబ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,ఆత్మహత్యలు నివారణ సంస్థ చైర్మన్ డాక్టర్ అశోక్,సభ్యులు రామకృష్ణ ,సైకాలజిస్ట్ లు శైలజ,రామోజిరావు,బోడా అరుణ,సి.ఐ మొగిలి,మధుకర్,ఆర్.ఐ లు రమేష్,మధుకర్, యాదగిరి,ఎస్.ఐ లు రమాకాంత్,రామ్మోహన్,ప్రశాంత్ రెడ్డి,శ్రీకాంత్,ఆర్.ఎస్.ఐ లు శ్రవణ్,సాయి కిరణ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డైమండ్ షో ని ప్రారంభించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ చందానగర్




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 24(మన వార్త ప్రతినిధి)**

ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమహొహొచందానగర్ షోరూంలో "మైన్ డైమండ్స్"షోని ప్రారంభించింది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమహొచందానగర్ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ డైమండ్ షోని ముఖ్య అతిథులుగా వినియోగదారులు చే, శ్రేయోభిలాషులు,మరియు మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు,వివాహ ఆభరణాలు,లైట్ వెయిట్ ఆభరణాలు,పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూంలోహొ24 ఏప్రిల్ నుండి 02 మే 2025హొవరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది. మెరుపులు చిందిస్తున్న పండుగ ఆఫర్లు గోల్డ్,అన్‌కట్ అండ్ జెమ్ స్టోన్ ఆభరణాల తరుగుహొఛార్జీలపై,వజ్రాల విలువపైహొ25% వరకుహొతగ్గింపు పొందండి. అదనంగా,మీ అడ్వాన్స్ బుకింగ్‌తో ఒక వెండి నాణెం ఉచితంగా పొందండి.హొఈ ఆఫర్ 2025 మే 4వ తేదీ వరకు మాత్రమే. నియమ,నిబంధనలు వర్తిస్తాయిహొవినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10% ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు,బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర,ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా,తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర,రాళ్ల బరువు,నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి,ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ,పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారం మరియు వజ్రాల పై 100 శాతం విలువ. నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన (హెచ్ యు డి ఐ)బంగారం,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన (ఐ జి ఐ) మరియు (జి ఐ ఏ) ధృవీకరించిన వజ్రాభరణాలు,బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్,జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.

## కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దు



**-తహసిల్దార్ మన్నన్...**
**-చిన్న శంకరంపేట...**
**(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 24**

చిన్న శంకరంపేట మండలం దవలపల్లిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక తహసిల్దార్ మన్నన్ పరిశీలించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కావద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న సమస్యలను రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు, ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఓఆర్ఎస్ ప్యాకెట్లను తీసుకువచ్చి రైతులకు అందించాలని నిర్వాహకులకు సూచించారు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని పెను వెంటనే రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందకూడదని రైతులు పండించిన ప్రతి చివరి గింజలకు ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే తాము పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఆయన రైతులకు సూచించారు,

## హక్కుల రక్షణకు ఎన్ హెచ్ ఆర్ సి...

**-ఎన్ హెచ్ ఆర్ సి మండల చైర్మన్ కాసుపాక శ్రీనివాస్...**
**ఇల్లంతకుంట ఏప్రిల్ 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్.హెచ్.ఆర్.సి చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి వారి ఆధ్వర్యంలో గురువారం రోజున సమావేశం ఏర్పాటు చేసుకొని ఎన్.హెచ్.ఆర్.సి కార్యవర్గాన్ని ఎన్ హెచ్ ఆర్ సి మండల చైర్మన్ కాసుపాక శ్రీనివాస్ అధ్యక్షతన పాల్గొని ఎంపిక చేయడం జరిగింది.వైస్ చైర్మన్ గంగం అనిల్,ప్రధాన కార్యదర్శిగా.పినకాసి మనోహర్సహాయ కార్యదర్శులుగా,కాసుపాక బాబు,నారెడ్డి రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న సభ్యులు సంస్థ విధి విధానాలకు లోబడి పని చేస్తామని,సమాజంలోని ప్రజలకు పౌరులకు సంబంధించిన పౌర హక్కులకు భంగం కలిగినప్పుడు ఎప్పటికప్పుడు స్పందిస్తామని తెలియజేశారు.

## కేంద్రప్రభుత్వ నిఘా వైఫల్యంతోనే పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు..




**-సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి...**
**శంకరపట్నం:ఎప్రిల్ 24(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

జమ్మూ కాశ్మీర్ లో ఆర్టికల్ 370 ని బిజెపి కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి స్వయం ప్రతిపత్తి కల్పించిందని అందుకు తగ్గట్టుగా నిఘా లేకపోవడంతో సైనికులలాగా వచ్చి ఉగ్రవాదులు పర్యాటకులను కాల్చి చంపారని సిబిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఆరోపించారు.శంకరపట్నం మండలం కేశవపట్నం సీపీఐ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతుందని విమర్శించారు. మూడోసారి కేంద్రంలోకి వచ్చిన బిజెపి పార్టీ దేశంలో ప్రజలకు రక్షణ కల్పించడంలో వైఫల్యం చెందారని పేర్కొన్నారు. పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని సీపీఐ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు స్పష్టం చేశారు.సీపీఐ పార్టీ ఆవిర్భవించి 100 ఏళ్లు గడిచిన సందర్భంగా అనేక త్యాగాలు చేసిందని గుర్తు చేశారు.మే నెలలో సీపీఐ పార్టీ శంకరపట్నం మండల మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. త్వరలో జిల్లా మహాసభలు నిర్వహిస్తామని రాష్ట్ర మహాసభల తేదీ త్వరలో కరారు కానున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ లో జాతీయస్థాయి మహాసభలను చండీగఢ్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధిక తూకాలు వేస్తున్న సెంటర్ నిర్వహకులతో పాటు సహకార సంఘం అధికారులపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య,కన్నం సదానందం, ఎండి కాజా పాషా,బొజ్జ సదానందం,గోదారి లక్ష్మణ్,ఎండి సాదిక్,ఎండి యాకుబ్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

## అహ్మదిపుర్ గ్రామంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం



**-పంచాయతీ కార్యదర్శి కుమార స్వామి...**
**గజ్వేల్ ఏప్రిల్ 24 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో
జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ను పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి కుమార స్వామి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఏప్రిల్ 24న భారతదేశంలో ప్రతి ఏట నిర్వహిస్తారు అందులో భాగంగా గురువారం అహ్మదిపుర్ గ్రామంలో పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయడంకోసం కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ అధ్వర్యంతో ఈ దినోత్సవం నిర్వహించారు ఎజెండా అంశాల ఇందిరమ్మ ఇండ్లు. ఇందిరమ్మ పథకం తెలిపిన ప్రభుత్వ పథకాల గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వేసవి సెలవులలో పిల్లలు జాగ్రత్తగా చూసుకోవాలి



**-సెలవులలో వాగులలో చెరువుల్లో బావుల్లో కుంటలలో ఆడుకోవడానికి వెళ్లకుండా చూడాలి...**
**గజ్వేల్ ఏప్రిల్ 24( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ స్టేషన్లో గురువారం గజ్వేల్ సిఐ బి సైదా మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవులలో తల్లిదండ్రులు వారి పిల్లలను జాగ్రత్తగా చుసుకోవాలని పాఠశాలలకు ప్రభుత్వం వేసవి సెలవులలో ప్రకటించడంతో పాఠశాల విద్యార్థులు ఇండ్ల వద్దనే ఉంటారని వారిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం తల్లిదండ్రులపై ఎంతైనా ఉందన్నారు సెలవులలో వాగులలో చెరువుల్లో బావుల్లో కుంటలలో ఆడుకోవడానికి ఈత నేర్చుకోవడానికి మీ పిల్లలు ఆ జాగ్రత్త గా ఎటువంటి రక్షణ సదుపాయాలు లేకుండా వెళ్ళనీయకూడదు అన్నారు సరైన ఈత రాకుండా నీళ్లలో మునిగిపోయి మృతి చెందే అవకాశం ఉందన్నారు అలాగే బైక్లు కార్లు వాహనాల మీద తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు మైనర్లకు వాహనాలను ఇస్తే తల్లిదండ్రుల మీద కేసులో నమోదు చేయడం జరుగుతుందన్నారు ఆరు బయట ఆడుకునే సమయంలో విద్యుత్ ప్రమాదాల కూడా జరుగుతున్నాయి మొబైల్ ఫోన్ ఇవ్వకూడదని మొబైల్ ద్వారా ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్ సైబర్ నేరాలకు గురై అవకాశం ఉందన్నారు నిత్యం వారి ప్రవర్తన అలవాట్లపై శ్రద్ధ వహించాలని చెడు వాస్యనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రుల తగిన జాగ్రత్త తీసుకోవాలని గజ్వేల్ సిఐ సైదా తెలిపారు

## మాది ఉద్యమ పార్టీ తెలంగాణ ప్రజల సేవే మా లక్ష్యం



**-బి బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయండి...**
**-బి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత...**
**ఎల్కతుర్తి ఏప్రిల్25( మన వార్త ప్రతినిధి )**

ఈ రోజు సభ ను హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తక్కలపల్లి రవీందర్రావు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్, గురుకులాల సంస్థ మాజీ కార్యదర్శి బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ మంత్రులు మాజీ ఎంపీలు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాజీ కార్పొరేషన్ చైర్మన్లు బిఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ మరియు నాయకులు ప్రెస్ మీట్ పాల్గొనగా ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పడిన పార్టీ మా బిఆర్ఎస్ పార్టీ 2001లో పుట్టినప్పటినుండి ప్రతి సంవత్సరం ఈ పండుగను జరుపుకుంటాం 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద రజతోత్సవ సభను జరుపుకోబోతున్నాం 2001 లో కేసీఆర్ పిడికిలి బిగించి పార్టీని స్థాపించారు 14 సంవత్సరాలు ఉద్యమం చేశారు ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన కేసీఆర్ గారు తెలంగాణ కోసం ఎన్నోసార్లు రాజీనామా చేశారు మళ్లి ప్రజల సహకారంతో తెలంగాణ కోసం మళ్లీ గెలిచాము ప్రజల మనసు గెలిచాము తెలంగాణ ప్రజల కోరిక దేశవ్యాప్తం చేశారు కాంగ్రెస్ పార్టీ ఆడబిడ్డలకు 2500.లు స్కూటీలు ఇస్తామన్నారు రైతులకు కాళేశ్వరం నీటితో కేసీఆర్ గారు పంటలు పచ్చగా పండేందుకు కృషి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సరైన ప్రణాళిక లేక పంటలు ఎండబెట్టారు కేసీఆర్ గారు కేసీఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు అందించి ఆదుకున్నారు 16 నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ చేతగాని పార్టీ అని తేలిపోయిందని అన్నారు ప్రజలు మీకు అధికారం ఇచ్చింది మీ 420 హామీలను చూసి ప్రజలు అధికారం ఇచ్చినందుకు ప్రజాసేవ చేయండి మీరిచ్చిన హామీలు నెరవేర్చండి కానీ మా రజతోత్సవ పండుగను విమర్శిస్తే చూస్తూ ఊరుకొంఖబర్దార్ అనీ హెచ్చరించారు టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ గా మారిన తెలంగాణను రెండు పర్యాయాలు మా ప్రభుత్వంతో అభివృద్ధి చేశాం అన్నారు అనంతరంఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ కోసం కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు ఎందరో అమరులయ్యారు 25 సంవత్సరాల సభ రజతోత్సవ సభను ఈనెల 27న జరుపుకుంటున్నాం కెసిఆర్ గారు రాష్ట్ర రాజకీయాలను కాదు దేశ రాజకీయాలను ప్రభావితం చేయగలరు సభ కోసం సిపి కి బందోబస్తు గురించి వివరించడం జరిగింది పోలీస్ బందోబస్తు తో పాటు బిఆర్ఎస్ వాలంటీర్లు మహిళా వాలంటీర్లు ఏర్పాటు చేయడం జరిగింది అన్ని రకాల సదుపాయాలు పార్కింగ్ సమయం కార్యకర్తల కోసం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్ యేల్తూరి స్వామి తంగేడ నగేష్ తంగెడ శాలిని శ్రీపతి రమాదేవి మేకల స్వప్న కడారి రాజు గోల్లే మహేందర్ గుండేటి సతీష్ నేత కొమ్మిడి మహిపాల్ రెడ్డి గోడిశాల వినయ్ గౌడ్ జూపాక జడ్సన్ చెవుల తిరుపతి సాతూరి శంకర్ మదార్ గోడిశాల విక్రమ్ గౌడ్ పెండ్యాల సుదర్శన్ దుగ్యాని సమ్మయ్య మదన్ మోహన్ రావు సాతూరి చంద్రమౌళి వేముల సమ్మయ్య చెవుల కొమురయ్య వేముల శ్రీనివాస్ కోరే రాజ్ కుమార్ దేవేందర్ రావు ప్రహల్లాద రావు బాబురావు డుకిరే రాజేశ్వర్ రావు శివాజీ సతీష్ హింగే రాజేశ్వరరావు హింగే భాస్కర్ అంబాల రాజ్ కుమార్ శ్రీకాంత్ యాదవ్ చిట్టి గౌడ్ ఉట్కూరి కార్తీక్ పాటి భగవాన్ గౌడ్ నవీన్ రావ్ వంగ సతీష్ కిరణ్ గౌడ్ కొంగ ప్రవీణ్ డెంగు రమేష్ బొంకురి కార్తీక్ అడ్డూరి నవీన్ సందెల నరేష్ అడ్డూరి అనిల్ మురళి మహిళ నాయకులు మునిగడప లావణ్య బొంకురి రజిత తంగెడ అనిత మేరీ కృష్ణవేణి భాగ్య రామ తదితరులు పాల్గొన్నారు.

## 15 వ వార్డు లో



**-కుక్కల ఏరివేత కార్యక్రమం...**
**గజ్వేల్ ఏప్రిల్ 24 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డులో కుక్కల బెడద తీవ్రంగా ఉండడంతో వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం రమేష్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ నర్సయ్య దృష్టికి తెచ్చారు. ఈ క్రమంలో ఆయన చర్యలు చేపడుతూ గురువారం కుక్కల ఏరువేత కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్, వార్డు నాయకులు నారాయణ గౌడ్, వనం భాస్కర్, ఎల్లయ్య, యాదగిరి, బాబురావు,విఠల్ తదితరులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాలకిషన్ గుప్తాను పరామర్శించిన ప్రతాప్ రెడ్డి



**గజ్వేల్ ఏప్రిల్ 24 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వేములగట్ తాజా మాజీ ఉ పసర్పంచ్ బాలకిషన్ గుప్త ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు విషయం తెలుసుకున్న ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి గురువారం వేముల గట్ తాజా మాజీ ఉప సర్పంచ్ బాలకిషన్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి యోగక్షేమాలని తెలుసుకున్నారు, ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని సూచించారు ,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు వారితో పాటు కొమ్ము నరేష్ యాదవ్,చారి, మహేష్ తదితరులు ఉన్నారు

## భగవాన్ శ్రీ సత్య సాయిబాబా సేవలు చిరస్మరణీయం...




**-సోమ సీతారాములు ఆధ్యాత్మికవేత్త....**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సామాన్య కుటుంబంలో పుట్టిన సత్య సాయిబాబా విద్యా , వైద్యం , సామాజిక సేవలను ప్రపంచ వ్యాప్తంగా పరిచయం చేసారని , ఆయన సేవలు చిరస్మరణీయమని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సోమ సీతారాములు అన్నారు. గురువారం రోజు భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 14 వ వర్ధంతి (ఆరాధన ) సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి , ఆరాధన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాలోని పుట్టపర్తి లో 100 (నూరు) సంవత్సరాల క్రితం జన్మించిన సాయిబాబా , ప్రపంచ వ్యాప్తంగా 166 దేశాల్లో పదివేల సంస్థల ద్వారా తన సేవలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. సత్య సాయిబాబా ఆచరించిన ప్రేమ , శాంతి , స్నేహం ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆయన కోరారు. న్యూయార్క్ నగరంలో ఈ సంవత్సరం భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వేసవిలో ప్రయాణికుల , ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రతి సంవత్సరం “చలివేంద్రాలు” ఏర్పాటు చేసి సేవలందిస్తున్న భువనగిరి సేవా సమితి సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయిబాబా సేవా సమితి సభ్యులు రాచమల్ల వినోద్ కుమార్ , పసుపునూరి నాగభూషణం , సోమ కృష్ణమూర్తి , పెంట బాలరాజు , కట్కం వెంకటేశం , కరుణాకర్ , సాయికృష్ణ , మహిళా సభ్యులు సోమ సరస్వతి , పసుపునూరి వాణి , చెన్న ప్రమీల , శోభ , పసుపునూరి మౌనిక , సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి...




**-తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు...**
**-యంండి. షానూర్ బాబా డిమాండ్...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో కాశ్మీర్ లోని పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని తీవ్రంగా ఖండించి వారి ఆత్మ శాంతించాలని కోరుతూ నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యునియన్ జిల్లా అధ్యక్షుడు షానూర్ మాట్లాడుతూదాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ పర్యటించడానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ దేశప్రజల్ని కలచివేసిందని ఇది హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని..ఆయన పిలుపునిచ్చారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి ద్వారా కాశ్మీర్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇలాంటి చర్యలు పునవృత్తం కాకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య , జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్ , జిల్లా కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాస్ , సీనియర్ పాత్రికేయులు చెన్నయ్య , పెంట బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## భారత పౌరుల మరణకాండకు నిరసనగా విధుల బహిష్కరణలి



**-దుండగులను కఠినంగా శిక్షించాలి.....**
**వేములవాడ ఏప్రిల్ 24 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ ప్రాంతంలో భారత పౌరులపై ముష్కరులు అమానుషంగా దాడి చేసి అనేకమందిని కాల్చి చంపడాన్ని నిరసిస్తూ, వారి దుశ్చర్యలను ఖండిస్తూ గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు నిమిషములు మౌనం పాటించి, కోర్టు ప్రధాన ద్వారం ముందు నిరసన తెలిపి కోర్టు విధులను బహిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కటకం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి లు మాట్లాడుతూ ముష్కరుల దాడిని ఖండిస్తూ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, దుండగులను కేంద్ర ప్రభుత్వం గుర్తించి వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, రేగుల దేవేందర్, కేశన్న గారి గోపికృష్ణ, కిషోర్ రావు, పొత్తూరు అనిల్ కుమార్, పురుషోత్తం, పిట్టల మనోహర్, పెంటరాజు, గోగికారి శ్రీనివాస్, నక్క దివాకర్, నాగుల సంపత్ కుమార్, గొంటి శంకర్, మాదాసు దేవయ్య, పిల్లి మధు, పంపరి శంకరయ్య, రేగుల రాజకుమార్, గుజ్జె మనోహర్, బొజ్జ మహేందర్, కనికరపు శ్రీనివాస్, బీమా మహేష్ బాబు, గుడిపల్లి మహేష్, కనపర్తి రాజశేఖర్, ఉల్లెందుల అశోక్, నాగేంద్రబాబు, హరి, శంకర్, మహిళ న్యాయవాదులు జక్కుల పద్మ, పావని, మమత, నాయిమా నాసారి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా చేపట్టాలి...



**-కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రవాణా చేయాలి...**
**-అకాల వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించాలి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని పాటిమాట్ల గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంను గురువారం రోజు జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా సందర్శించారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తేవాలన్నారు.రైతులు తెచ్చిన ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా మాయిశ్చర్ మీటర్ ద్వారా పరిశీలించారు. రైతులను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు.కొనుగోళ్ల నిర్వహణను సజావుగా నిర్వహిస్తున్నారా , ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ప్రశ్నించారు. తేమ శాతాన్ని పరిశీలిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చుకొని విక్రయించుకోవాలన్నారు. వేసవి కాలంలో నీడకు టెంట్ వేయించాలని , త్రాగునీరు ఏర్పాటు చేయాలని , వడదెబ్బ తగలకుండా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి ఇబ్బందులు వచ్చిన వెంటనే అధికారుల దృష్టికి తేవాలని రైతులకు సూచించారు.కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలను సిబ్బంది రికార్డులలో నమోదు చేస్తూ తేమశాతం వచ్చే వరకు రోజువారీగా రైతుకు తెలియ పరచాలన్నారు. రైతును అప్రమత్త పరుస్తూ ఎప్పటికప్పుడు తేమశతాన్ని పరిశీలిస్తూ తేమ శాతం రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రిజిస్టర్ లో నమోదు చేసి ట్యాబ్ ఎంట్రీలు చేయాలన్నారు. కలెక్టరు వెంట ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పహాల్గామ్ ఉగ్రదాడిపై తీవ్రంగా ఖండించిన యువజన కాంగ్రెస్ భద్రత వైఫల్యానికి కేంద్రం బాధ్యత వహించాలి



**-యూత్ కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ లింగాల అజయ్ కుమార్...**
**కొడిమ్యాల:ఏప్రిల్ 24 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

జమ్ము కాశ్మీర్ లోని పహాల్గామ్ ప్రాంతంలో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదన కలిగిస్తుందని ఈ దాడిలో 25 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన ఈ విషాదకర ఘటనపై యువజన కాంగ్రెస్ తీవ్రంగా స్పందించిందని పేర్కొన్నారు. కొడిమ్యాల మండల యువజన కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ లింగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ, ఈ దాడి మానవత్వాన్ని మంట కలిపిందని కుటుంబ సమేతంగా విహార యాత్రకు వెళ్లిన పర్యటకులపై జరిగిన ఈ కిరాతక చర్య మానవత విలువలపై దాడిగా చూడాలని అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది మోడీ ప్రభుత్వ నిఘా వ్యవస్త వైఫల్యానికి జీవంత సాక్ష్యం అని కేంద్ర ప్రభుత్వం భద్రత విభాగాన్ని సమిక్షించి, మరింత బలోపేతం చేయాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబ సభ్యులకు తక్షణమే న్యాయం చేయాలని. తగినంత వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేశీయ ప్రకటించి, ఉద్యోగం ఇచ్చి వారిని ఆదుకోవాలని.ప్రజల భద్రతపై ప్రభుత్వం నమ్మకాన్ని పునరుద్ధరించాలని సూచించారు. కొడిమ్యాల మండల యువజన కాంగ్రెస్ తరుపున,బాధితులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు.

## భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



**-పేదలకు న్యాయం చేయడం కోసమే భూ భారతి ఎమ్మెల్యే మందుల స్యామల్...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరగాలనే ధృడ సంకల్పంతో ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. గురువారం రోజు మోత్కూరు మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు లతో కలిసి భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. భూ భారతి అవగాహన సదస్సులో స్థానిక శాసనసభ్యులు సామెల్ మాట్లాడుతూ ప్రతి రైతుకు ఇక పై భూ సమస్య ఉండదని , రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి ప్రవేశ పెట్టిందని (ఆరోఓఆర్ చట్టంతో) భూ సమస్య పరిష్కారం అవుతుందని , ధరణిలో పరిష్కారం కానీ సమస్యలన్నీ భూ భారతిలో అప్పిలు వ్యవస్థ ఉన్నందున పరిష్కారం అవుతాయన్నారు.భూ రక్షణ కొరకు ప్రభుత్వం సర్వే నెంబర్ తోపాటు హద్దులతో మ్యాప్ ను రూపొందించి పాస్ బుక్ లో ఉంచుతామన్నారు. భూ కబ్జాలు , ఆక్రమణలు ఇక పై జరగవని , భూమికి మరింత భద్రత లభించనున్నదన్నారు. భూ భారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని , చట్టం అమలు పరిచేందుకు తహసీల్దార్ లు రెవెన్యూ సిబ్బందితో గ్రామాలకు వస్తారని , దరఖాస్తు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని , నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు.భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్ర పరుస్తామన్నారు. భూ సమస్యలు ఇకపై ఉండవన్నారు. అనంతరం పోచంపల్లి మండల కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంతరావు భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి ఆర్డీఓలు కృష్ణ రెడ్డి , శేఖర్ రెడ్డి , జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య , ప్రజాప్రతినిధులు , అధికారులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదాలను పరిష్కరించడం కోసమే భూ భారతి చట్టం



**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..**
**శంకరపట్నం:ఎప్రిల్ 24(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

రైతుల భూమి వివాదాలను పరిష్కరించి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూ భారతిచట్టాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతీ అన్నారు. శంకరపట్నం మండలం కేశవపట్నం శివారు వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో గురువారం భూ భారతి పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.భూ భారతి చట్టంపై హుజురాబాద్ ఆర్డిఓ క్షుణ్ణంగా వివరించారు. చట్టంలో రూపొందించిన నిబంధనలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. గతంలో 1971 లో ఆర్ ఓ ఆర్ చట్టం అమలయిందని వందేళ్ల చరిత్ర కలిగిన రికార్డులు ధరణితో రికార్డులు లేకుండా పోయాయన్నారు.కేవలం రాత్రికి రాత్రే ఆన్లైన్ కంప్యూటరీకరణ చేయడంతో రైతుల మధ్య భూ సమస్యలు ఏర్పడ్డాయని స్పష్టం చేశారు. గతంలో తహసిల్దార్ ఆర్డీవో జాయింట్ కలెక్టర్ స్థాయిలో పరిష్కారమయ్యే భూ సమస్యలు ధరణితో జిల్లా కలెక్టర్లకే అధికారం కట్టబెట్టడంతో కలెక్టర్ పోర్టల్ లో వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు.భూ భారతి చట్టంలో నిబంధనలు ఉండడంతో త్వరలోనే రైతుల సమస్యలన్నీ పరిష్కారమైతాయన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ.. గతంలో వీఆర్వో వ్యవస్థ ఉండడంతో గ్రామాలలోనే భూ సమస్యలకు పరిష్కారం అయ్యేవని పేర్కొన్నారు.వీఆర్వోలతో ఇబ్బందులు ఉంటే మాత్రమే కొంతమంది రైతులు తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే వారని కానీ ధరణితో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రైతులు వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ సమస్యలకు భూ భారతి చట్టంలో రూపొందించిన నిబంధనలతోనే పరిష్కారం అవుతాయని తెలిపారు.ఈ సమావేశంలో తహసిల్దార్ భాస్కర్,ఎంపీడీవో కృష్ణ ప్రసాద్,ఏవో వెంకటేష్, డిప్యూటీ తహసిల్దార్ పార్థసారథి,ఆర్ ఐ బాలకిషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం సులువైన పద్ధతి భూభారతి చట్టం



**- కమలాపూర్ లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు...**
**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ ప్రావిణ్య..**
**కమలాపూర్ ఏప్రిల్ 24(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)**

పన్నెండు సెక్షన్ లతో కూడిన భూ భారతి చట్టం తో రైతులకు మేలు జరుగుతుందని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని పద్మశాలి భవన్ కమ్యూనిటీ హాల్ లో భూభారతి – ఆర్ వో ఆర్ చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూభారతి చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హన్మకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య భూభారతి అవగాహన సదస్సుకు హాజరైన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతుల భూముల సమస్యలకు సత్వర పరిష్కారం ఉంటుందని అన్నారు. మోకపై ఉన్న రైతులకు హక్కు ఉండాలన్నదే భూభారతి చట్టం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవలనే ఉదేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని ఈ చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారి భూములకు భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ధరణి పోర్టల్ ద్వారా పరిష్కారం కాని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనుందని తెలిపారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని అలాగే వారసత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముందు దశరాజుపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఆర్డీ ఓ రమేష్,ఎమ్మార్వో సురేష్, ఎంపీడీఓ బాబు, వ్యవసాయ అధికారి రాజ్ కుమార్,కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్ రావు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ దేశిని అయిలయ్య, డైరెక్టర్ లు, మరియు వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 28 నాటికి రిజిస్టర్ గుర్తింపు లేని పార్టీల వివరాలు అందించాలి..





**-భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి లౌకుష్ యాదవ్...**

**-రిజిస్టర్ గుర్తింపు లేని పార్టీల నివేదిక పై జిల్లా ఎన్నికల అధికారులతో రివ్యూ నిర్వహణ**

**వేములవాడ , ఏప్రిల్ 24 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

ఏప్రిల్ 28 నాటికి రిజిస్టర్ గుర్తింపు లేని పార్టీల వివరాలు అందించాలని భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి లౌకుష్ యాదవ్ అన్నారు.గురువారం, భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి లౌకుష్ యాదవ్, రిజిస్టర్ గుర్తింపు లేని పార్టీల నివేదిక పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి లౌకుష్ యాదవ్ మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ చేసుకుని గుర్తింపు పొందని రాజకీయ పార్టీ వివరాలను జిల్లా ఎన్నికల అధికారులు సేకరించి ఏప్రిల్ 28 నాటికి భారత ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని సూచించారు. రాజస్థాన్, హర్యానా రాష్ట్రాలను మినహాయించి దేశంలోని మిగిలిన రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో జిల్లా ఎన్నికల అధికారులకు ఏప్రిల్ 22 న రిజిస్టర్ చేసుకుని గుర్తింపు లేని రాజకీయ పార్టీల వివరాల సేకరణ గురించి మార్గదర్శకాలు జారీ చేశామని, వాటిని తూచా తప్పకుండా పాటించాలని అన్నారు.రిజిస్ట్రేషన్ చేసుకుని గుర్తింపు లేని రాజకీయ పార్టీల అధ్యక్షులకు సమాచారం అందించి ఎన్నికల కమిషన్ నిర్ణీత నమూనా ప్రకారం పార్టీ సంబంధిత వివరాల రిపోర్టు సంతకంతో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర ఉన్న వివరాల ప్రకారం గుర్తింపు లేని రాజకీయ పార్టీల అడ్రస్ లో సంబంధిత పార్టీ లేని పక్షంలో ఆ వివరాలను కూడా అందించాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత ఎన్నికల అధికారులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి



**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

**-లిరాష్ట్ర ర్యాంకులు సాధించిన మైనార్టీ గురుకుల విద్యార్థులను అభినందించిన ప్రభుత్వ విప్..**

**వేములవాడ ఏప్రిల్ 24 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. గురువారం ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో వేములవాడ లోని మైనార్టీ గురుకుల పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థులు హేమంత్ వోకేషనల్ ఏంఎల్టీ మొదటి సంవత్సరంలో 496 మార్కులతో రాష్ట్ర మొదటి ర్యాంకు ఆదిల్ షరీఫ్ ఎల్ఎండిటి లో 500 కు గాను 483 తో రాష్ట్ర రెండవ ర్యాంకు, ద్వితీయ సంవత్సరంలో 900 మార్కులకు పైగా సాధించిన 16 మంది విద్యార్థులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శాలువాతో సత్కరించి అభినందించారు.వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మొదటి,రెండవ ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు.. ప్రజా ప్రభుత్వంలో విద్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం, ఐటిఐలు, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు.గత పది సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని పేర్కొన్నారు.. విద్యార్థులు రానున్న రోజుల్లో తమపై చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు నమ్మకాన్ని వమ్ము చేయకూడదని సూచించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, లెక్చరర్స్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు...

## అర్హులైన పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 24 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని అర్హులైనఎదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చెయ్యాలని కొత్తగూడెం మున్సిపల్ వార్డులలోసర్వే నిర్వహించగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ఎండాకాలం ప్రజలకుమంచినీటి కష్టాలు ఎక్కువయ్యాయి. కిన్నెరసాని నీరు పదిహేను రోజులకొకసారిచుట్టం చూపున వస్తుంది. గతంలో వేసిన మిషన్ భగీరథ పంపుల నుండి చుక్క నీరురాక మంచినీళ్ళ కోసం మహిళలు పడే బాధలు చూసి గుండె చలించి పోతుంది.ఎ ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు తీసుకొని తూతూ మంత్రంగా వార్డు సభలు పెట్టి అర్హులజాబితా ప్రకటించారు. కానీ లబ్ధిదారులను ఎంపిక చేసి ఇంటి నిర్మాణం ఇంకాప్రారంభించలేదు. కొత్తగా వితంతు, వృద్ధాప్య, వికలాంగులకు పెన్షన్లకు దరఖాస్తుచేసుకున్న వారికి పెన్షన్లు మంజూరు చేయడం లేదు. అలాగే కొత్త రేషన్ కార్డులబ్ధిదారుల పేర్లు ప్రకటించారు తప్ప వారికి కార్డు ఇవ్వలేదు. రేషన్ షాపులో బియ్యంకూడా పోయట్లేదు. కోతులు, కుక్కల బెడద వలన స్థానిక ప్రజలు భయభ్రాంతులకుగురవుతున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.మున్సిపల్ అధికారులు పన్నుల వసూళ్లపై పెట్టిన శ్రద్ధ మున్సిపాలిటీ అభివృద్ధిపైపెట్టడం లేదు.గత 5 సం?ల కాలంలో ప్రజల ఓట్లతో గెలిచిన స్థానిక కౌన్సిలర్లు

## శ్రీ రాజరాజేశ్వర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్రం అధ్యక్షుడు బుస్స శ్రీనివాస్ ను సన్మానించిన వంగపల్లి అంజయ్యస్వామి



**వేములవాడ 24 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు బుస్స శ్రీనివాస్ ను గురువారం ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపారు అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ వేములవాడ వాసవి నిత్యాన్న సత్ర సంఘం అధ్యక్షుడిగా బుస్స శ్రీనివాస్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి చిరు సన్మానం చేయడం జరిగిందని ఆర్యవైశ్య వాసవి నిత్యాన్నదాన సత్రం, నిర్వహణలో వారి పాత్ర అమోఘమైందని వ్యాపార ఆధ్యాత్మిక సేవా రంగంలో రాణిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న బుస్స శ్రీనివాస్ అభినందనీయుడు అని అన్నారు.వేములవాడ రాజన్న సన్నిధిలో ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామివేములవాడ రాజన్న ఆలయంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపెల్లి అంజయ్య దర్శించుకున్నారు ప్రత్యేక పూజ నిర్వహించుకున్న తర్వాత వేదక్తి ఆశీర్వచనం పండితులు చేశారు అంజయ్య మాట్లాడుతూ ఏకాదశి రోజున స్వామి వారిని దర్శనం చేసుకోవడం సంతోషకరమైన ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని కోరుకుంటున్నాను తెలిపారు.

## ఎలక్ట్రిక్ స్కూటీ బైక్ షోరూం ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**-శ్రీమంజునాథ ఎలక్ట్రికల్ బైక్ షోరూం నిర్వాహకులు కోడం శ్రీనివాస్...**

**వేములవాడ ఏప్రిల్ 24 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బుధవారం రోజున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శ్రీ మంజునాథ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను ప్రారంభించారు. షోరూం నిర్వాహకులు కోడం శ్రీనివాస్ ఆది శ్రీనివాస్ ను గజమాలతో సత్కరించి సన్మానించారు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత వ్యవస్థను కాలుష్యాన్ని నిర్మూలించడానికి పెట్రోల్ కంట్రోల్ చేయడానికి ఎలక్ట్రికల్ బైకు ఎంతో ముఖ్యమని ఆది శ్రీనివాస్ అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోహినేని కరుణాకర్ వేములవాడ పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మద్ది సత్యనారాయణ కొత్త అనిల్ కుమార్ కాంగ్రెస్ యూత్ నాయకులు ఆది కార్తీక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖమ్మం గణేష్ ఆటో కన్సల్టెన్సీ యూనియన్ అధ్యక్షుడు ఆడేపు మల్లేశం మాజీ కౌన్సిలర్ తూమ్ మధు ఎన్యుజెఐ ప్రెస్ అధ్యక్షుడు కోడం కనకయ్య కాంగ్రెస్ నాయకులు పుల్కం రాజు అంబాటి చందు నెహ్రూ బిల్లా కృష్ణ గెంట్యాల రమేష్ బత్తుల నాగరాజు చేట్ పల్లి మల్లారెడ్డి భోగ వేణు మహేష్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రాజన్న ఆలయ అభివృద్ధి కోసం రూ.2 లక్షల విలువ గల సిమెంట్ విరాళంగా అందించిన బిర్లా ఏ1




**- అదానీ సంస్థ..**

**వేములవాడ , ఏప్రిల్ 24 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు గాను బిర్లా- ఏ1 సిమెంట్ సంస్థ వారు అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ లో భాగమైన సందర్భంగా వారి యొక్క మొదటి సిమెంట్ లోడ్ సుమారు రూపాయలు రెండు లక్షల విలువగల సిమెంట్ బస్తాలను ఆ సంస్థ కు చెందిన అధికారులు విరాళంగా అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వినోద్ , ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ఎర్రగుంటలో మెరిసిన చదువుల తల్లి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 24 (మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపరెడ్డి పల్లి మండలం ఎర్రగుంట గ్రామం లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలు వేలువడగా ఖమ్మం జిల్లా లో కస్తూరి బాయి గాంధీ ప్రభుత్వ కళాశాలలో బై పి సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎర్రగుంట గ్రామానికి చెందిన పేద కుటుంబంలో పుట్టిన తెల్లబోయిన రామకృష్ణ ( తిమోతి )కృష్ణ కుమారి ల కుమార్తె గ్రేస్ ఇవాంజెలీన్. ఇంటర్మీడియట్ బై పి సి ద్వితీయ సంవత్సరంలో 1000/954 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.తల్లిదండ్రులు సంఘ సేవకులుగా పేరు ఎర్రగుంట గ్రామంలో ద్వితీయ సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించిన కొంతమంది ఆడపిల్లలో మెరిసిన ఆణిముత్యమే గ్రేస్ ఇవాంజెలియన్ ఉత్తీర్ణత సాధించిన గ్రేస్ ఇవాంజెలిన్ మాటల్లో మా నాయనమ్మ కుటుంబం అమ్మమ్మ కుటుంబం వ్యవసాయ కుటుంబం కాబట్టి వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతు కుటుంబాలకు ఆదర్శంగా నిలవాలని మొక్కవోని దీక్షతో చదివి జిల్లాస్థాయి వ్యవసాయ అధికారిని కావాలనే కోరిక ఆకాంక్ష ఉంది నా పై చదువులకు నా తల్లిదండ్రులు నా ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో ప్రోద్బలంతో ఉన్నత చదువులు చదివి జిల్లాలో మంచి పేరు సాధిస్తానని ఆకాంక్షిస్తున్న అని అన్నారు

## భువనగిరి మండలం పలు గ్రామాలలో జై భీమ్ జై బాపు జై సంవిధాన్...




**-హాజరైన మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనాజిపురం , నందనం , నమాత్ పల్లి , నాగిరెడ్డి పల్లి గ్రామాల్లో ఏఐసీసీ , పీసీసీ , డిసిసి పిలుపు మేరకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , ప్రోగ్రాం కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యారెడ్డి ఆదేశాల మేరకు జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమాన్ని భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగాన్ని అత్యంత పవిత్ర గ్రంథంగా భావిస్తారని అలాంటి రాజ్యాంగానికి తూట్లు పొడిచే ప్రయత్నం బిజెపి చేస్తుందని , అందరికీ సమాన హక్కులను పంచిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానిస్తున్నారని , ఇలాంటి తరుణంలో దేశానికి అహింస మార్గంలో శాంతి మార్గంలో స్వాతంత్రాన్ని సాధించిన మహాత్మ గాంధీ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుండ్లపల్లి భరత్య, భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ , మాజీ మండల పార్టీ అధ్యక్షుడు యెల్లెంల జంగయ్య యాదవ్ , మండల ఉపాధ్యక్షులు చుక్క స్వామి , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోట మహేందర్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కనుకుంట్లా కొండల్ , ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు , మాజీ ఉప సర్పంచ్ మైలారం వెంకటేష్ , బొల్లెపల్లి అశోక్ , ఏషాల మురళిశ, కొండాపురం చంద్రమౌళి , మొలుగు లక్ష్మయ్యశ, నాగెల్లి సత్తయ్యశ, కొండాపురం బాలరాజు , జానిశ, వెంకటేష్ , కిష్ణశ, రావి సురేష్ రెడ్డిశ, గాదే కరుణాకర్ , వాసగోని సాయి , మందడి సురేష్ , శానూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో భద్రాద్రి జిల్లాలో ఒకటవ ర్యాంకు. రాష్ట్రవ్యాప్తంగా మూడవ ర్యాంక్ సాధించిన



**-నిరుపేద విద్యార్థిని పెంబుల సౌమ్య...**
**-అభినందించిన. జిల్లా కలెక్టర్. జిత్తిస్ వి పాటిల్. శాసనసభ్యులు జారే ఆదినారాయణ.**
**కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ములకలపల్లి మండల కేంద్రంలోని. మూకమామిడి గ్రామనికి చెందిన పెంబుల రాంబాబు-సమ్మక్క దంపతుల కుమార్తె సౌమ్య ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఒకేషనల్, ఎం పి హెచ్ డబ్ల్యు. గ్రూప్ లో మన భద్రాద్రి జిల్లాలోనే మొదటి ర్యాంకు,రాష్ట్ర వ్యాప్తంగా 3 వ ర్యాంకు సాధించి సంచలనం సృష్టించింది. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఈ అమ్మాయి కి స్థానిక బీఆర్ఎస్ యూత్ నాయకులు పొడియం ప్రేమ్ కుమార్,మెచ్చ నాగేశ్వరరావు,రింగు బాలకృష్ణ,బచ్చల సురేష్ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. సౌమ్య కి మున్ముందు కూడా ఇలానే మంచి ర్యాంకు లు సాధించి,ఊరికి మంచి పేరు తేవాలని తెలియపరిచారు. అలాగే పై చదువుల కోసం తమ వంతుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ..



**-మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్...**
**ఇల్లంతకుంట ఏప్రిల్ 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించే సభకు భారీగా తరలుదాం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. గురువారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి తో కలిసి బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలతో సన్నహాక సమావేశం నిర్వహించారు. ముందుగా కార్యక్రమానికి సంబంధించిన గులాబీ కండువలు,పార్టీ పోస్టర్లు,జెండాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్ర సాధన కోసం 14 ఏండ్ల పాటు అలు పెరుగని పోరాటం చేసిన పార్టీ బిఆర్ఎస్ అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపి దేశానికే రోల్ మెడల్ గా నిల్పారని గుర్తు చేశారు. ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభలో కెసిఆర్ తెలంగాణ ప్రజలకు దిశనిర్దేశం చేస్తే అవకాశం ఉన్నందున మండలం నుంచి పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెరుకుపెల్లి రాజిరెడ్డి,బొల్లవేని రమేష్,ఉడుతల వెంకన్న,గుండ ముత్తయ్య,కముటము రాములు,ఏనుగుల బుచ్చయ్య,బిల్లవేని పర్శరాం,ఆరే కొమురయ్య,ఎర్రవెల్లి మల్లయ్య,సావనపెల్లి అనీల్,గొట్టేపర్తి పర్శరాం,ర్యాగటి రమేష్,పండుగ భాస్కర్,కుడుముల నాగరాజు,బర్ల తిరుపతి,శ్రీనివాస్ రెడ్డి,చొప్పరి శ్రీధర్,దోంతుల శంకర్,కొమ్ము కనకయ్య,తిరుపతి,మల్యాల రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి



**గంభీరావుపేట ఏప్రిల్ 24 మన వార్త ప్రతినిధి**

అపెరల్ పార్క్ షెడ్ లలో ధాన్యం నిల్వ చేయాలి. ధాన్యం తరలించే వాహనాలకు కొరత లేదు రైతులు ఆందోళన చెందవద్దు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అపెరల్ పార్క్ లో షెడ్లు, కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో షెడ్లను కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా షెడ్లలో ధాన్యం నిల్వ చేసేందుకు కావాల్సిన ఏర్పాట్లను చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అన్ లోడింగ్ చేయాలని సూచించారు. హమాలీలకు త్రాగునీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. అపెరల్ పార్క్ లో ఆరు షెడ్లు.. 12 కంపార్ట్మెంట్లు సిద్ధంగా ఉంచామని పౌర సరఫరాల శాఖ డీఎం రజిత తెలిపారు. కొనుగోలు కేంద్రాల తనిఖీ గంభీరావుపేట మండలం ముస్తాఫా నగర్, దేశాయిపేట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తనిఖీ చేశారు. ప్రతీ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలింపు నిమిత్తం రెండు వాహనాలు కేటాయించామని తెలిపారు. జిల్లాలో ధాన్యం తరలించడానికి వాహనాల కొరత లేదని, రైతులు ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించాలని ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం, సాయంత్రం వేళల్లో హమాలీలు పని చేయాలని పేర్కంటున్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రాజన్న సిరిసిల్ల చే జారీ చేయనైనది.

# టిఆర్ఎస్ రజతోత్సవ సభను భారీగా తరలి రావాలి



**-బిఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి..**
**చిన్న శంకరంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్)ఏప్రిల్ 24**

ఈనెల 27వ తేదీన వరంగల్లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలని వరంగల్లో నిర్వహించే సిల్వర్ జూబ్లీ సభకు మేము సైతం అంటూ రాష్ట్ర ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని, మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు, చిన్న శంకరం మండల కేంద్రంలో బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఉద్దేశంతో మండల ముఖ్య నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు అనంతరం మీడియా సమావేశంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పార్టీ బి ఆర్ ఎస్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చలో వరంగల్ సిల్వర్ జూబ్లీ సభకు రాష్ట్ర ప్రజలు నాయకులు భారీ ఎత్తున తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు, ఏ గ్రామానికి వెళ్లిన మేము సైతం అంటూ ప్రజలు స్వచ్ఛందంగా సభకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, 10 సంవత్సరాలలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో రైతుబంధు రైతు బీమా పథకాన్ని తీసుకువచ్చారని ఆమె సూచించారు, రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలని ఉద్దేశంతో పంటలకు నీరు అందించడానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాలని ఇలాంటి పథకాలు అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు, చాలామంది అభిమానులు సైకిల్ యాత్ర పాదయాత్ర చేసుకుంటూ సభకు వెళ్లడం జరుగుతుందని ఈ సభను ఆపడం ఎవరి తరం కాదని, కాంగ్రెస్ పార్టీ పతనం మొదలైందని, బి ఆర్ ఎస్ రాబోయే రోజుల్లో విజయదుందుభి మోగించనున్నదని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో నార్సింగ్ మండల తాజా మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షురాలు సుజాత,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు,నార్సింగ్ చిన్నశంకరంపేట మండలాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు,

## కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షులు గా తోట స్వప్న



**జమ్మికుంట:ఏప్రిల్ 24( మన వార్త ప్రతినిధి )**

కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల మహిళా అధ్యక్షురాలుగా తోట స్వప్న నియమితులయ్యారు.

జమ్మికుంట పట్టణం మోత్కులగూడెం కు చెందిన తోట స్వప్న ను జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గా నియమించినట్లు మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్ర సత్య ప్రసన్న నియామక పత్రాన్ని పత్రాన్ని జారీ చేశారు. నియామక పత్రాన్ని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడతల ప్రణవ్ బాబు తోట స్వప్నకు అందజేశారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకంతో జమ్మికుంట మండల అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుదిల్ల శ్రీధర్ బాబు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సత్య ప్రసన్న, నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారిని పార్టీ అండగా ఉంటుందనడానికి నిదర్శనం అని చెప్పారు. పార్టీ నాపైన పెట్టిన నమ్మకాన్ని గ్రామాల్లో పార్టీని బలపేతం చేయడానికి సాయశక్తితో పనిచేస్తానని అన్నారు. మండల పరిధిలో గ్రామాల్లో గ్రామసై కమిటీలు వేసి ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క కుటుంబానికి చేరే విధంగా పనిచేసి, ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందించే విధంగా పనిచేస్తానని అన్నారు.

# భూదాన్ పోచంపల్లిలో భూ భారతి చట్టంపై అవగాహన




**-67 కళ్యాణ లక్ష్మి చెక్కులు..25 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...**
**-సన్నబియ్యంతో వండిన భోజనాన్ని చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భూదాన్ పోచంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడితూ ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ధరణి స్థానంలో కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పి సంవత్సర కాలంలోనే భూభారతి చట్టం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా చాలా ఇబ్బందులు అనుభవించారని , కార్యాలయాల చుట్టు కాళ్లు అరిగేలా తిరిగారన్నారు. ధరణి వ్యవస్థవల్ల ఎన్నో అవకతవకలు చోటు చేసుకున్నాయని , రైతులకు న్యాయం జరగలేదని , రైతులు తమ హక్కులను కోల్పోయి తీవ్ర మనోవేదనకు గురయ్యారని , దీనివల్ల ఆత్మహత్యలు కూడా జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలో సాక్షాత్తు ఓ తహసిల్దార్ పైనే పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటన కూడా జరిగిందన్నారు. కొత్త భూభారతి చట్టం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ప్రతీ గ్రామానికి రెవెన్యూ అధికారులు నేరుగా వచ్చి భూ సమస్యలపై దరకాస్తులు తీసుకుంటారని పేర్కోన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణితో మోసం చేసిందన్నారు. 'భూభారతి' తో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ అన్నారు. త్వరలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని , ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతు ప్రజల ఆదరణ పొందుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు , 200 యూనిట్ల ఉచిత కరెంటు , రాజీవ్ యువ వికాసం కింద యువతకు ఉపాధి , సన్న బియ్యం , మహిళలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మంచి పాలన అందించే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అలాగే పోచంపల్లి మండలంలో 67 కళ్యాణ లక్ష్మి చెక్కులను , 25 ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామంలో తెల్ల రేషన్ కార్డుదారులైన మొగలిపాక పుష్ప వాళ్ల కుమారుడు అనిల్ ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధికారులు ప్రజాప్రతినిధులు తినడం జరిగింది. అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డి , ఆర్డీవో శేఖర్ రెడ్డి , రెవెన్యూ అధికారులు , నాయకులు , మహిళలు , రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హర్యానాయాక్ తండాలో మృతుడి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



**ఏప్రిల్ 24 మన వార్తా ప్రతినిధి**

తలకొండపల్లి మండలం హర్యానాయాక్ తండా గ్రామ పంచాయతీకి చెందిన...ఇస్లావత్ లాలీ..గారు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామ యువ నాయకుడు కొర్ర క్రిష్ణ నాయక్ ద్వారా విషయం తెలుసుకున్నఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్%ు%లిబిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్అన్న గారు మృతుడు దాన సంస్కారాల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యువ నాయకులు కొర్ర కృష్ణ నాయక్ రాములు. ఈ లచ్య.దసరాతం మంగాణ్య హింకాల రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద బీద కుటుంబాలకు ట్రస్ట్ ల ద్వారా అండగా ఉంటాం



**ఏప్రిల్ 24 మన వార్తా ప్రతినిధి**

**-డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేష్..**

నిరుపేద బీద కుటుంబాలకు ఉప్పల, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ల ద్వారా అండగా ఉంటామని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేశ్ లు అన్నారు. గురువారం మండలంలోని చరికొండ గ్రామానికి చెందిన ఎడ్ల పద్మమ్మ, నర్సింగ్ మైసమ్మ, నిమ్మ రాజు సోమయ్య కుటుంబాలకు పరామర్శించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3,వేలు, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 2వేలు కలిపి ఒక్కొక్కరికి రూ. 5, వేల చొప్పున ముగ్గురికి రూ. 15 వేల ఆర్థిక సహాయాన్ని ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్ లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ట్రస్టుల ద్వారా ఆర్థిక సహాయం చేస్తూ ఆదుకోవడం జరుగుతుందని ఏ ఆపద వచ్చిన తామందరం అండగా ఉండి తోచిన సహాయం అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చరికొండ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జంగయ్య, మాజీ సర్పంచ్ లాల్కోట భరతమ్మ నరసింహ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ యాదయ్య, యూత్ వింగ్ అధ్యక్షుడు కొప్పు కృష్ణ, సిద్ధిగారి సురేష్, ఒగ్గు మహేష్, రామకృష్ణ, ప్రశాంత్, శివ, శ్రీకాంత్, సురేష్, వెంకటయ్య, శ్రీశైలం, నరసింహ, జంగయ్య, సాబేర్, యాదయ్య, శ్రీను, శంకరయ్య, రాజు, దర్గయ్య తదితరులు ఉన్నారు.

## న్యాయం గెలిచింది, కోర్టు స్టే ఇచ్చింది..



**-టీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు...**

**హుజురాబాద్,ఏప్రిల్ 24( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హుజురాబాద్ నియోజకవర్గ సీనియర్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గుండెడు గ్రామ ప్రజలు, క్వారీ యజమాని మనోజ్ రెడ్డి అక్రమాలకు వ్యతిరేకంగా గళం విప్పారు. పర్యావరణ విధ్వంసం, మోసాలు, హక్కుల భంగానికి వ్యతిరేకంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధైర్యంగా నిలబడ్డారు. దేవాలయాలకు 25 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చిన మనోజ్ రెడ్డి కేవలం 15 లక్షలు ఇచ్చి మిగతా డబ్బు మింగేశాడని,ప్రజలు ఎమ్మెల్యే ను ఆశ్రయించగా, వెంటనే స్పందించి మనోజ్ రెడ్డికి ఫోన్ చేసిన కౌశిక్ రెడ్డిని మనోజ్ అసభ్యంగా అవమానించడం దిగజారుడు చర్యకు పాల్పడ్డామని అన్నారు.గ్రామాన్ని నాశనం చేస్తున్న క్వారీ మాఫియా తో శబ్ద కాలుష్యం, పంటల నాశనం, పశువుల హాని, ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలుగుతుందని గ్రామస్తుల ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయగా మనోజ్ రెడ్డి మీద పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినట్లు తెలిపారు.నాయకుడిని ఎదుర్కొనే సత్తా లేకపోవడం వల్లే విమర్శలు, దొంగ కేసులు,కాంగ్రెస్ పార్టీ కావాలనే అసత్య ఆరోపణలు, కుట్రలతో ముద్ర వేయాలని చూస్తోంది,అయినా కౌశిక్ రెడ్డి వెనుకడుగు వేయలేదు, ప్రజల కోసం పోరాడుతూనే ఉన్నారని అన్నారు.మచ్చలేని నాయకుడు ప్రజలకోసం ప్రజల్లోంచి వచ్చిన నాయకుడు అని చెప్పారు.తాతల పేర్లు చెప్పుకొని వచ్చినవాడు కాదు ప్రజల చేతుల్లోంచి, వారి ఆశీర్వాదాలతో ఎన్నికైన నాయకుడు.ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారానికి కేటాయించిన వ్యక్తి,సమస్యను విన్న వెంటనే అధికారులకు ఫోన్ చేసి, చర్యలు తీసుకునే నాయకుడు,కౌశిక్ రెడ్డి అంటేనే దూకుడు పనిచేసే నాయకుడు,హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన యువనేత, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన నాయకుడు, కేసీఆర్, కేటీఆర్ ల విశ్వాసాన్ని పొందిన వ్యక్తి కౌశిక్ రెడ్డి అని చెప్పారు.గతంలో బిజెపి నేత ఈటల రాజేందర్ ను ఓడించి గెలిచిన బలమైన నేత,న్యాయం మరోసారి గెలిచింది ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై పెట్టిన తప్పుడు కేసులపై హైకోర్టు స్టే ఇచ్చినది. ఇది న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకానికి నిదర్శనం అని చెప్పారు.బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ ఏప్రిల్ 27న ఎల్కతుర్తి గులాబీ నేత కౌశిక్ రెడ్డి నేతృత్వంలో సభను అఖండ విజయవంతం చేయడమే లక్ష్యం ముందుకు వెళ్తున్నారని అది చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బండ శ్రీనివాస్ ,తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు, గందే శ్రీనివాస్ ,సురేందర్ రెడ్డి ,పోల్నేని సత్యనారాయణ రావు ,తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు ,కొలిపాక శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలు బీజేపీ కాలరాస్తుంది

**-ప్రణవ్...**




**జమ్మికుంట, ఏప్రిల్ 25( మన వార్త ప్రతినిధి):**

బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ,రాజ్యాంగ విలువలను కాలరాస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.గురువారం రోజున జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల 13,14 వార్డులో జై బాపు,జై భీం,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని వీధి,వీధిలా నిర్వహించారు.రాజ్యాంగం అంటే దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని,అలాంటి రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం అవమానపరుస్తూ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచారని వెంటనే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పి,రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ తీర్మానం చేసినట్లు,బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో ఎస్సీ రిజర్వేషన్ తీర్మానం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిటీఆర్ ఫౌండేషన్ ఉచిత మజ్జిగ పంపిణీ...



**-బి.టి.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బెంద్రం తిరుపతిరెడ్డి..**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 24 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రజలకు గురువారం రోజున ఉచిత మజ్జిగ పంపిణీ చేస్తున్న బెంద్రం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగభగ మండుతున్న ఎండలకు గొంతులో కాసిన్ని మంచినీళ్లు పడితే ప్రాణం కాస్త కుదుట పడుతుంది.మరి చల్లని మజ్జిగ తాగితే మరింత ఉపశమనం కలుగుతుందని భావించిన బి.టి.ఆర్ ఫౌండేషన్ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించామన్నారు.ఇల్లంతకుంట మండలానికి వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు వేసవికాలంలో దప్పికతో ఇబ్బందులు పడద్దని ప్రజలకు చల్లని మినరల్ వాటర్ త్రాగునీరు ప్రతి ఏటా బస్టాండ్ ఆవరణలో 15 సంవత్సరాల నుండి చలివేంద్రం పెట్టి జల ప్రసాదం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘాల అధ్యక్షులు,నాయకులు,బొల్లారం.ప్రసన్న కుమార్,కర్ల అరుణ్,గజ్జల.శ్రీనివాస్,కంచే.మహేందర్,ఎల్లెంకి.శ్రీనివాస్,పయ్యావుల.నవీన్,పత్తికుంటపల్లి.శ్రీనివాసు రెడ్డి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు స్వచ్ఛందంగా లక్షలాదిగా తరలి రావాలి..

**-బిఆర్ఎస్ కొత్తపల్లి మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు ఆకుల రవీందర్ పటేల్..**

**హుజురాబాద్, ఏప్రిల్25( మన వార్త ప్రతినిధి):**

బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు గ్రామ గ్రామాల నుంచి స్వచ్ఛందంగా లక్షలాదిగా తరలి రావాలనీ బిఆర్ఎస్ కొత్తపల్లి మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు ఆకుల రవీందర్ పటేల్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ కానీ విని ఎరుగని రీతిలో జరగనుందని రవీందర్ పటేల్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 27న జరగనున్న ఎల్కతుర్తి బిఆర్ఎస్ రజతోత్సవ సభలో కెసిఆర్ మాటల కోసం అన్ని వర్గాల ప్రజలంతా ఎదురు చూస్తున్నారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని రైతుల పంటలకు నీళ్లు ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోయాయని పండిన కొద్ది పంటను కొనక రైతులు ధాన్యం తగలబెట్టి నిరసన వ్యక్తం చేస్తూ మళ్లీ కెసిఆర్ ను కోరుకుంటున్నారని అన్నారు. నాడు 14 ఏళ్లు ఉద్యమం చేసిన, పదేళ్లపాటు అభివృద్ధి చేసిన, నేడు 16 నెలలు ప్రతిపక్షంలో ఉన్న తెలంగాణ ప్రజల కోసమే బిఆర్ఎస్ పని చేస్తుందన్నారు. కెసిఆర్ ఇన్నాళ్లు మౌనంగా ఉన్నాడని ఇప్పుడు సభలో ఏం చెబుతాడో మాకు ఏం భరోసా ఇస్తాడో అని ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నాయకత్వంలో గ్రామ గ్రామం నుంచి స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు అన్ని గ్రామాలు, వార్డుల్లో సమావేశాలు ఏర్పాటు చేసి సిద్ధమయ్యారన్నారు. ఈ సభలో పార్టీ అధినేత కేసీఆర్ బిఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధిని, 16 నెలల ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడతాడన్నారు. సభకు ఇప్పటికే కొన్ని జిల్లాల నుండి బండెనుక బండి కట్టి 16 బండ్లుగా పయనమైన రైతుల ఎడ్ల పండ్లకు గ్రామ గ్రామాన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని దీంతో రేవంత్ పాలనపై దాడి చేసేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని చెప్పారు. నేడు కరెంటు ఇవ్వడం లేదని, రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని, పండిన కొద్ది పంటను కొనడం లేదని ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభకు కౌశిక్ రెడ్డి పిలుపునందుకొని ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని, ఆర్టీసీ, ప్రైవేట్ వాహనాలు ఏర్పాటు చేసినప్పటికీ సరిపోవడం లేదన్నారు. ఈనెల 27న జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అన్ని వర్గాల ప్రజలు రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా రవీందర్ పటేల్ పిలుపునిచ్చారు.

## పహాలాం మృతులకు కొవ్వొత్తులతో ఘన నివాళి



**జమ్మికుంట,ఏప్రిల్ 25( మన వార్త ప్రతినిధి):**

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం సమీపంలో పర్యాటకులపై ఉగ్రముకల దాడిని ఖండిస్తూ బిజెపి ఆధ్వర్యంలో వైద్యులు, అవోపా,ఉపాధ్యాయులు,అర్చకులు,ప్రజలు గురువారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. గాంధీ చౌరస్తా నుండి పాత అంబేద్కర్ కూడలి వారు ర్యాలీ నిర్వహించి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయక పర్యాటకులను ఉగ్రముఖ తీవ్రవాదులు అమానుషంగా కాల్చి చంపడం బాధాకరం అని అన్నారు.సనాతన ధర్మం కోసం ప్రతీ ఒక్కరు నడుం బిగించాలని కోరారు.ఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కోలకానీ రవి, మాజి అధ్యక్షుడు మల్లేష్,ఆకుల రాజేందర్,శీలం శ్రీనివాస్,రవి,పలువురు నాయకులు,పట్టణంలోని దేవాలయ అర్చకులు,వైద్యులు రాము,శ్రీనివాస్,సురేష్,రాణి,శ్రీనివాస్, వాణి తోపాటు పట్టణంలోని పలువురు డాక్టర్లు,ఉపాధ్యాయులు ,ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన ఏ ఎస్ ఐ ఉమా రాణి



**జమ్మికుంట, ఏప్రిల్ 24( మన వార్త ప్రతినిధి):**

జాతీయ స్థాయిలో రెండు పథకాలు జమ్మికుంట ఏ ఎస్ ఐ ఉమా రాణి సాధించారు. ఈ నెల 11 నుండి 15 వరకు కేరళ రాష్ట్రంలో జరిగిన ఆల్ ఇండియా 1%ర్% పోలిస్ టెన్నిస్ బ్యాట్మెంటన్ పోటీలలో జమ్మికుంట టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న ఏ ఎస్ ఐ ఉమారాణి పాల్గొని టెన్నిస్ లో డబుల్స్ విభాగంలో కంచు పథకాన్ని మరియు మిక్స్ డబుల్స్ లో కంచు పథకాన్ని సాధించి సాధించారు జాతీయస్థాయిలో మన రాష్ట్ర పేరుని నిలబెట్టిన మహిళ ఏఎస్ఐ ని హుజురాబాద్ డివిజన్ ఏ సిపి శ్రీనివాస్ జి అభినందించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సిఐ వరంగంటి రవి పాల్గొన్నారు.